


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 222 | గురువారం 14- ఆగష్టు 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## ఎంతటి వారైనా ఊరుకునేది లేదు

### పీసీబీ అధికారులపై మంత్రి ఆగ్రహం



**న్యూస్ డెస్క్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** రాష్ట్రంలోని పర్యావరణాన్ని పరిరక్షించే ప్రక్రియలో ఫార్మా, డ్రగ్ కంపెనీలు.. ప్రమాణాలు పాటించాలని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. బుధవారం సెక్రటేరియట్‌లో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫార్మా, బల్క్ డ్రగ్ పరిశ్రమల అనుమతుల విషయంలో అవకతవకలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ ముందు ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను మంత్రికి పీసీబీ అధికారులు వివరించారు. సీపీసీబీ(సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు)కి అందిన ఫిర్యాదుల వివరాలు కూడా అడిగి తెలుసుకున్నారు.

## ఆ విషయాన్ని బీజేపీ ఇకనైనా గుర్తించాలి..

### సుప్రీం తీర్పుపై ఎమ్మెల్సీ కవిత ట్వీట్



**న్యూస్ డెస్క్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** ఎమ్మెల్సీలు కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల నియామకాలను సుప్రీంకోర్టు రద్దు చేయడంపై ఎమ్మెల్సీ కవిత స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ పెట్టారు. 'మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని గౌరవించకుంటే పరాభవం తప్పదని బీజేపీ ఇకనైనా గుర్తించాలి. ఆనాడు గవర్నర్‌ను అడ్డుపెట్టుకొని కేసీఆర్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో సిఫార్సు చేసిన ఎమ్మెల్సీల నియామకాలను బీజేపీ కుట్ర పూరితంగా అడ్డుకున్నది. వారి నియామకం పెండింగ్‌లో ఉండగానే కాంగ్రెస్ ప్రభుత్వం మరో ఇద్దరిని ఎమ్మెల్సీలుగా నియమించింది.

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు.. ఆ ఎమ్మెల్సీల నియామకం రద్దు!



**న్యూస్ డెస్క్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** తెలంగాణ ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమిర్ అలీఖాన్ ఎమ్మెల్సీల నియామకంను రద్దు చేసింది. కోదండరామ్, అలీఖాన్ నియామకాలను నిలిపివేస్తూ సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. ఇద్దరి నియామకాలను సవాల్ చేస్తూ.. దాసోజు శ్రవణ్ కుమార్, సత్యనారాయణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఉన్న కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలను బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు ఈరోజు తీర్పు వెలువరించింది. కోదండరామ్, అలీఖాన్ ఎమ్మెల్సీల పదవులను రద్దు చేసింది.

## కేంద్రం తెలంగాణను పక్కన పెడుతుంది : శ్రీధర్ బాబు



- సెమీ కండక్టర్ యూనిట్‌ను ఏపీకి తరలించడంపై కేంద్రాన్ని ప్రశ్నించిన శ్రీధర్ బాబు
- తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపుతోంది కేంద్రం
- మౌలిక సదుపాయాలున్నా అనుమతులు మంజూరు చేయని కేంద్రం
- ఏపీకి కాగితాలపై ప్రాజెక్టులు, తెలంగాణకు నిర్లక్ష్యమే ఎందుకు?
- కేంద్ర నిర్ణయాలు పెట్టుబడులపై దెబ్బ అంతర్జాతీయ పరపతికి ముప్పుగా మంత్రి వ్యాఖ్య
- తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అడ్డుగానే మారింది: శ్రీధర్ బాబు విమర్శలు

## కాళేశ్వరం మోటార్లు ఆన్ చేయండి..

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ



- రిజర్వాయర్లలో నీరు నింపకపోవడం వల్ల రైతుల ఆందోళన – ప్యాకేజీ–6 పంప్‌లను వెంటనే ప్రారంభించాలి
- ఎగువ నుంచి వరద జలాలు – 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోండి
- వానాకాలం పంటల కోసం కాళేశ్వరం పంప్ హౌస్ మోటార్లను ఆన్ చేయాలని హరీశ్‌రావు విజ్ఞప్తి

## ఎన్నికల్లో ఓడినా జగన్ ఆలోచనా విధానం మారలేదు: తెలంగాణ ఎంపీ చామల



## ఎమ్మెల్సీల రద్దు సగం సమాచారం మాత్రమే.. అద్దంకి సంచలన వ్యాఖ్యలు..



**న్యూస్ డెస్క్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** ఎమ్మెల్సీలు కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయంపై ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పందించారు. కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల ఎమ్మెల్సీ రద్దు అయినట్లు వచ్చిన సగం సమాచారంతో బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. వారిద్దరి విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ ప్రభుత్వం గమనిస్తుందని చెప్పుకొచ్చారు.

## కాంగ్రెస్ పాలించే రాష్ట్రంలో దొంగ ఓట్లు

### : ఎంపీ రఘునందన్‌రావు



**న్యూస్ డెస్క్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** రాహుల్ గాంధీ పార్టీ పాలించే తెలంగాణలోనే ఒక పల్లెటూరు లోనే 950 ఓట్లు కాస్త 2500 పెరిగాయని, అందుకే కేంద్రం బీహార్ నుంచి సర్వే మొదలు పెట్టిందని ఎంపీ రఘునంద రావు పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల అధికారికి మెదక్ నియోజకవర్గంలో ఐలపూర్ గ్రామంలో 700 పైగా దొంగ ఓట్లు ఎట్లా పెరిగాయనే అంశంపై ఫిర్యాదు చేశారు.

## ఆరు గ్యారెంటీల అమలుపై భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాలు



- ఆరు గ్యారంటీలపై భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాలు
- ఒక్క గ్యారంటీ కూడా అమలు కాలేదు
- వెళ్లి ప్రజలకు చెప్పండి, తరిమివేయకుంటే రాజకీయాల నుంచి తప్పుకుంటా
- గ్యారంటీల పేరిట కాంగ్రెస్ మోసం
- వర్ష బాధితులకు అండగా ఉండండి: బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపు
- వరదలతో తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు: వెంటనే సహాయం అందించాలన్న కేటీఆర్

**న్యూస్ డెస్క్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** దాదాపు అన్ని గ్యారంటీలు అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన ప్రకటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. దమ్ముంటే ఇదే మాట తెలంగాణలోని ఏదైనా ఒక గ్రామానికి వెళ్లి ప్రజలకు చెప్పాలని సవాలు విసిరారు.

ఆరు గ్యారంటీల అమలుపైన కాంగ్రెస్ మోసాన్ని, ప్రాపగండాను చూసి కాంగ్రెస్ నేతలను గ్రామాల నుంచి తన్ని తరుముతున్నారని కేటీఆర్ తెలిపారు. భట్టి విక్రమార్కకు, ఆయన క్యాబినెట్ మంత్రులకు దమ్ముంటే ఏదైనా ఒక గ్రామానికి వెళ్లి ఆరు గ్యారంటీలు అమలు చేశామని చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ గ్రామం నుంచి వీళ్ళని తరిమి వేయకుంటే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాలు విసిరారు. గ్యారంటీ కార్డులు దాచుకోండి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఒక్క గ్యారెంటీని సరిగ్గా అమలు చేయలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ మోసాన్ని తెలంగాణ ప్రజలు తెలుసుకున్నారని వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమై, లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు వర్ష బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి, ప్రజలకు అండగా నిలవాలన్నారు.

## బీజేపీలో చేరాలనుకునేవారు జర జాగ్రత్త!



**న్యూస్ డెస్క్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** 'బీజేపీలో చేరాలనుకునే నాయకులారా.. ఒకసారి ఆలోచించుకోండి, జర జాగ్రత్త'అంటూ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వీడియో విడుదల చేశారు. 'బీజేపీలో చేరిన తరువాత మీ కార్యకర్తలకు ఏ పదవీ ఇప్పించుకోలేరు. మీకు టికెట్ గ్యారంటీ ఉండదు'అని హెచ్చరించారు. చేరినప్పుడు మొదటి వరుసలో సీటు, తరువాత చివరి సీటులో కూర్చుంటారని పేర్కొన్నారు. 11 ఏళ్లు అణచివేతను ఎదుర్కొన్నానని అన్నారు.

## రాష్ట్రంలో రేవంత్ రెడ్డి రాజ్యాంగం



**న్యూస్ డెస్క్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** తెలంగాణలో గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీ నియామకాలను సుప్రీంకోర్టు నిలిపివేస్తూ తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్పందించారు. బుధవారం హైదరాబాద్‌లో ఓ ఛానెల్ తో మాట్లాడుతూ.. ఈ అంశంపై తాను రెండేళ్ల పాటు పోరాటం చేశానన్నారు. ఇది వ్యక్తులపై పోరాటం కాదని.. రాజ్యాంగ బద్ధ హక్కుల కోసం చేసిన పోరాటమని ఆయన అభివర్ణించారు.

# ఆరు గ్యారెంటీల అమలుపై భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాలు

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే అన్ని రంగాల్లో విఫలమైన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నా, లేకపోయినా.. ప్రతిపక్షంగా మన బాధ్యత ఎక్కువని గుర్తుచేస్తూ, బీఆర్ఎస్ కార్యకర్తలు వెంటనే వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి త్రాగునీరు, పాలు, ఆహారం, మందులు, బట్టలు వంటి కనీస అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు. అత్యవసర వైద్య అవసరాల కోసం కూడా అవసరమైన చోట మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సహాయక చర్యల్లో స్థానిక ప్రభుత్వ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని పిలుపునిచ్చారు

# రాష్ట్రంలో రేవంత్ రెడ్డి రాజ్యాంగం

మొదటి పేజీ తరువాయి

రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వాలు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరికి తగినట్లు వారు రాజ్యాంగాన్ని అనువదించుకొని అమలు చేయడం సరి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కేసు విషయంలో సెప్టెంబర్ 17వ తేదీన మరోసారి విచారణ జరగనుందని గుర్తు చేశారు.

అయితే తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి తన రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇక గతంలో తన అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ధర్మం గెలిచినట్లుగా తాను భావిస్తున్నానని తెలిపారు. గతంలో హైకోర్టు తమ నియామక నిర్ణయాన్ని సైతం తప్పుబడుతూ తీర్పు ఇచ్చిందని తెలిపారు.

సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన పాత ఆర్డర్‌ను తీసుకు వచ్చి.. ఈ ఇద్దరితో ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయించారని వివరించారు. సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీ పూర్తిగా వచ్చిన తర్వాత మిగతా వివరాలు తెలుస్తాయన్నారు. సెప్టెంబర్ 17వ తేదీన సుప్రీంకోర్టు ఏం చెప్తుందో చూడాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ గవర్నర్ కూడా ఇలాంటి తప్పిదాలు చేయకుండా సుప్రీంకోర్టు ఆర్డర్ ఇవ్వబోతుందని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు. 2024 ఆగస్టు 14న సుప్రీంకోర్టు తీర్పులో మార్పులు చేసిందని గుర్తు చేశారు.

# కాంగ్రెస్ పాలించే రాష్ట్రంలో దొంగ ఓట్లు

## : ఎంపీ రఘునందన్‌రావు

మొదటి పేజీ తరువాయి

ఈసందర్భంగా మాట్లాడుతూ మొదటి సారి పొరపాటు జరిగిందని 10 జనవరి ,2024 లో స్థానిక సర్పంచ్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కి ఫిర్యాదు చేశామన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ఇచ్చిన ఫైనల్ ఓటర్ లిస్టు కంటే నెల ముందు ఇచ్చామని, 19 జనవరి 2024న జిల్లా కలెక్టర్ కు అదే సర్పంచ్ చేత ఫిర్యాదు కూడా ఇప్పించామని తెలిపారు. 28 ఫిబ్రవరి 2024 న ఫైనల్ ఓటర్ లిస్టు వచ్చాక తహశీల్దార్ కు, అప్పటి సీఈఓ వికాస్ రాజ్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఒక చిన్న పల్లెటూరు లో 950 ఉండాల్సిన ఓట్లు దాదాపుగా 700 ఓట్లు ఎట్లా పెరిగాయని ప్రశ్నించారు. ఐలపూర్ లో ఉన్న ఇండ్ల వివరాలను 1-1 నుంచి 3-8 వరకు ఇండ్లు ఉంటే స్మశానవాటికకు, బోరింగ్ కు, ట్యాంక్ కు కూడా ఇంటి నెంబర్లు ఇచ్చి ఇష్టమున్నట్టు ఓటర్లను కలిపారని మండిపడ్డారు. 950 ఓట్లు ఉండాల్సిన ఐలపూర్ లో ఇప్పుడు చూస్తే ఏకంగా 2500 ఓట్లు కనపడుతున్నాయన్నారు. ప్రస్తుతం మరో నాలుగు పోలింగ్‌స్టేషన్ల కూడా పెరిగినట్లు చెప్పారు. కాంగ్రెస్ అధినేత రాహుల్?గాంధీ బెంగళూరు లో రెండు దొంగ ఓట్లను చూపి అడ్డగోలు విమర్శలు చేస్తున్నాడని, వేల ఓట్లు ఇక్కడ పెరిగితే వాటిని తొలగించవద్దా అంటూ నిలదీశారు. దొంగ ఓట్లకు మీ మద్దతు ఉన్నదా, దొంగ ఓట్లు తీసేస్తే మీకు భయం దేనికి అంటూ నిలదీశారు.

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు.. ఆ ఎమ్మెల్సీల నియామకం రద్దు!



**న్యూస్ డెస్క్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** తెలంగాణ ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమిర్ అలీఖాన్ ఎమ్మెల్సీల నియామకంను రద్దు చేసింది. కోదండరామ్, అలీఖాన్ నియామకాలను నిలిపివేస్తూ సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. ఇద్దరి నియామకాలను సవాల్ చేస్తూ.. దాసోజు శ్రవణ్ కుమార్, సత్యనారాయణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఉన్న కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలను బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు ఈరోజు తీర్పు వెలువరించింది. కోదండరామ్, అలీఖాన్ ఎమ్మెల్సీల పదవులను రద్దు చేసింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టు ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని పేర్కొంది.గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కళలు, సాహిత్యం, విజ్ఞానశాస్త్రం, సామాజిక సేవకే గవర్నర్ కోటా అని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. సెప్టెంబర్ 17కి తదుపరి విచారణను వాయిదా వేసింది. గవర్నర్ కోటా నామినేషన్లలో రాజకీయ జోక్యం ప్రశ్నార్థకమైంది. భవిష్యత్తులో పారదర్శక నామినేషన్లకు దారితీసే తీర్పు అని చెప్పొచ్చు.

# ఎమ్మెల్సీల రద్దు సగం సమాచారం మాత్రమే.. అద్దంకి సంచలన వ్యాఖ్యలు..



**న్యూస్ డెస్క్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** ఎమ్మెల్సీలు కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయంపై ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పందించారు. కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల ఎమ్మెల్సీ రద్దు అయినట్లు వచ్చిన సగం సమాచారంతో బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. వారిద్దరి విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ ప్రభుత్వం గమనిస్తుందని చెప్పుకొచ్చారు. సుప్రీంకోర్టు పూర్తి వాదనలను వినడానికి సెప్టెంబర్ 17 తేదీని నిర్ణయించిందని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. ఆ రోజు తమకున్న సానుకూల అంశాలు న్యాయస్థానానికి విన్నవిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 17 జరిగే ఫైనల్ హియరింగ్‌లో తమ వైపే న్యాయం ఉందని ప్రూవ్ చేయగలమని ధీమా వ్యక్తం చేశారు. గత గవర్నర్ తిరస్కరించిన ఖాళీలను రెండు సంవత్సరాలు నింపకుండా తమ ప్రభుత్వం ఉండలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. తమ ప్రపోజల్స్‌కు గవర్నర్ సానుకూల నిర్ణయం తీసుకున్నారని అద్దంకి దయాకర్ వివరించారు. వారిద్దరు ఎమ్మెల్సీలుగా అసెంబ్లీ, మండలిలో ప్రమాణ స్వీకారం చేశారని గుర్తు చేశారు. సభలో కూడా పాల్గొన్నారని పేర్కొన్నారు. వాటి అన్నింటిని తాము సుప్రీంకోర్టుకు వివరిస్తామని చెప్పారు. గతంలో కేసీఆర్ సరైన నియామకం చేయకపోవడం లేక సరైన పత్రాలు సమర్పించకపోవడంతో అప్పటి గవర్నర్ తమిళిసై ఆ ఎమ్మెల్సీలను తిరస్కరించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ లాగా కోర్టుకు, రాజ్యాంగానికి వ్యతిరేకంగా.. ఏ నియామకం చేయలేదని అద్దంకి స్పష్టం చేశారు.

# కేంద్రం తెలంగాణను పక్కన పెడుతుంది : శ్రీధర్ బాబు

**న్యూస్ డెస్క్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** కేంద్ర ప్రభుత్వంపై ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మరోసారి విమర్శలతో విరుచుకుపడ్డారు. తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని ఆరోపించారు. తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు.

కేంద్రం సవతితల్లి ప్రేమచూపిస్తుంది..

కేంద్ర ప్రభుత్వం ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను పక్కన పెడుతోందని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన సెమీ కండక్టర్ యూనిట్‌ను ఏపీకి తరలించారని మండిపడ్డారు. ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఇందుకోసం మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడం జరిగింది. రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ.. అన్ని అనుమతులను పూర్తి చేశామని ఆయన పేర్కొన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు..

ఏపీలో సెమీ కండక్టర్ యూనిట్ ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు అక్కడ ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని స్పష్టం చేశారు. ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. కేంద్రం ఇలాంటి చర్యలతో అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటోందని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ పట్ల ఎందుకింత వివక్ష..

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఒక పరిపాలనా లోపం కాదని.. తెలంగాణ పట్ల కావాలని చూపిస్తున్న సవతి తల్లి ప్రేమ అని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. సిద్ధంగా ఉన్న మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారుల హామీలు, స్పష్టమైన ప్రణాళిక ఉన్న ఒక రాష్ట్రాన్ని పక్కన పెట్టి.. కేవలం కాగితాలపై ఉన్న ఒక ప్రతిపాదనకు ప్రాధాన్యత ఇవ్వడం సమంజసం కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆ విషయాన్ని బీజేపీ ఇకనైనా గుర్తించాలి.. సుప్రీం తీర్పుపై ఎమ్మెల్సీ కవిత ట్వీట్

**న్యూస్ డెస్క్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** ఎమ్మెల్సీలు కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల నియామకాలను సుప్రీంకోర్టు రద్దు చేయడంపై ఎమ్మెల్సీ కవిత స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ పెట్టారు. 'మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని గౌరవించకుంటే పరాభవం తప్పదని బీజేపీ ఇకనైనా గుర్తించాలి. ఆనాడు గవర్నర్‌ను అడ్డుపెట్టుకొని కేసీఆర్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో సిఫార్సు చేసిన ఎమ్మెల్సీల నియామకాలను బీజేపీ కుట్ర పూరితంగా అడ్డుకున్నది. వారి నియామకం పెండింగ్‌లో ఉండగానే కాంగ్రెస్ ప్రభుత్వం మరో ఇద్దరిని ఎమ్మెల్సీలుగా నియమించింది. వారి శాసన మండలి సభ్యత్వాలు రద్దు చేస్తూ ఈరోజు సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం బీజేపీకి చెంపపెట్టు. ఇకనైనా రాజ్యాంగాన్ని గౌరవించి గవర్నర్, రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు ఆమోదం తెలపాలి.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలి' అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# 'ఎంతటి వారైనా ఊరుకునేది లేదు'.. పీసీబీ అధికారులపై మంత్రి ఆగ్రహం



**న్యూస్ డెస్క్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** రాష్ట్రంలోని పర్యావరణాన్ని పరిరక్షించే ప్రక్రియలో ఫార్మా, డ్రగ్ కంపెనీలు.. ప్రమాణాలు పాటించాలని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. బుధవారం సెక్రటేరియట్‌లో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫార్మా, బల్క్ డ్రగ్ పరిశ్రమల అనుమతుల విషయంలో అవకతవకలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ముందు ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను మంత్రికి పీసీబీ అధికారులు వివరించారు. సీపీసీబీ(సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు)కి అందిన ఫిర్యాదుల వివరాలు కూడా అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో సెక్రటేరియట్‌లో బుధవారం ఫారెస్టు మినిస్టర్ ఛాంబర్‌లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు.

అనుమతులు లేని, అనుమతుల టైం అయిపోయిన కంపెనీలను ఎన్నిసార్లు రైడ్స్ చేశారో.. స్థానికంగా గ్రౌండ్ వాటర్ కలుషితం అవుతున్న స్టేటస్ చెక్ చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. గ్రౌండ్ వాటర్ కలుషితం అయిన ప్రాంతాల్లో టాస్క్ ఫోర్స్ నుండి డ్రైవ్ చేపించారా? అంటూ మంత్రి ప్రశ్నలు వేశారు. ఎంతటి వారైనా పర్యావరణ పరిరక్షణ ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదని అధికారులకు స్పష్టం చేశారు. అవసరం అయితే ప్రభుత్వం తరపున టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు. ఆ టాస్క్ ఫోర్స్ కమిటీలో ఒక ఐఏఎస్ ఆఫీసర్, ఒక ఐపీఎస్ ఆఫీసర్, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఎన్విరాన్మెంటల్ పరిరక్షకులు, సెంట్రల్ పిసిబి అధికారులు కూడా ఇందులో చేర్చి ఉన్నత స్థాయి కమిటీని వేస్తామని స్పష్టం చేశారు.

అయితే, ప్రతి ఆరు నెలలకి ఒకసారి ఇన్‌స్పెక్షన్ చేస్తున్నట్టు మంత్రి సురేఖకి పీసీబీ మెంబర్ సెక్రటరీ జి. రవి వివరించారు. కంప్యూటరైజ్డ్ ఇన్‌స్పెక్షన్ ప్రక్రియ కూడా చేపడుతున్నట్టు వెల్లడించారు. జనావాసాలున్న చోట ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీలు వాటిని స్థానచలనం చేసేందుకు కసరత్తు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా ఔటర్ రింగు రోడ్డు అవతలనే ఫార్మా కంపెనీలుండాలని చెప్పారని.. ఆ మేరకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పలు ఫార్మా, బల్క్ డ్రగ్ కంపెనీల ప్రతినిధులు మంత్రికి వివరించారు. నీటి కలుషితం కాకుండా ఉండేందుకు ఏ చర్యలు తీసుకుంటున్నారో మంత్రికి తెలిపారు. నీటి కలుషితం కావొద్దని.. భావి తరాలకు నీటి వనరులను అందజేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మంత్రి సురేఖ సూచన చేశారు. పొల్యూషన్ కంట్రోల్ ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని.. అందుకు సంబంధించిన నివేదిక ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు. అయితే, చాలా ముఖ్యమైన సమావేశానికి కొన్ని కంపెనీ ప్రతినిధులు రాకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇంతటి ముఖ్యమైన సమావేశానికి ఆయా కంపెనీలు వారి సంస్థల్లోని చిన్న చితకా ఉద్యోగులను పంపడం సరికాదన్నారు. పర్యావరణ శాఖ మంత్రి అనే ఛైర్‌కి గౌరవం ఇవ్వాల్సి అనివార్యత ఉందన్న విషయం గుర్తించాలన్నారు. ఆ విషయాన్ని సదరు కంపెనీల ప్రతినిధులు తెలుసుకోవాలన్నారు. కంపెనీలకు అనుమతుల్లో ఉదాశీనత సరికాదని పీసీబీ అధికారులను హెచ్చరించారు. ఎక్కడైనా ఇష్టారీతిన వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు. చౌటుప్పల్ ఏరియా నుంచి పర్యావరణ పరిరక్షణ, నీటి కలుషితం మీద విపరీతమైన ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వాటిపై చాలా కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. పర్యావరణ చట్టాల మేరకు పీసీబీకి, రాష్ట్ర ప్రభుత్వంకు అన్ని అధికారులున్నాయన్న విషయం మరిచిపోవద్దన్నారు. నిబంధనలు, ప్రమాణాల మేరకు చర్యలు తీసుకుంటనే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. నీటి కలుషితం కూడా తగ్గుతుందని వివరించారు. రెయిన్ వాటర్ ను కలుషితం చేయకూడదన్నారు. గాలి కలుషితం చర్యలు సాధ్యమైనంత తగ్గించాలన్నారు. కలుషితం జరిగి మానవ ఇబ్బందులు జరిగే కంటే ముందు నివారిస్తే మంచిదని మంత్రి పరిశ్రమ ప్రతినిధులు, పీసీబీ అధికారులకు హితవు పలికారు. కరోనా తర్వాత చిన్న చిన్న విషయాలకే మరణాలు సంభవిస్తున్నాయని... అయితే, కరోనా తర్వాత పర్యావరణ పరిరక్షణ మరింత కీలకమైందన్నారు. సిగాచి ఘటన తర్వాత కంపెనీల్లో మరింత భద్రత అవసరమన్న విషయం గుర్తించాలన్నారు. తమ కంపెనీల్లో ఏది ఎలా ఉందో వారికే బాగా తెలుసు అని గుర్తు చేశారు. అందుచేత, సెల్ఫ్ ఇన్స్‌పెక్షన్ చేసుకోవాలన్నారు. పీసీబీ తరపున కూడా రైడ్స్ జరుగుతాయని అన్నారు.

# కాళేశ్వరం మోటార్లు ఆన్ చేయండి..

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ

**న్యూస్ డెస్క్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** రిజర్వాయర్లలో నీటిని సకాలంలో నింపకపోవడం వల్ల పంటల సాగు ముందుకుపోక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని వివిధ జిల్లాలోని రిజర్వాయర్లు మిడ్ మానేర, అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, బస్వాపూర్ రిజర్వాయర్లను నింపి సుమారు ఐదు లక్షల ఎకరాల ఆయకట్టు పరిధిలోని రైతుల ప్రయోజనాల దృష్ట్యా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ప్యాకేజి 6 వద్ద గల మోటార్లను ఆన్ చేసి నీటిని పంపింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ రాశారు. ప్రస్తుత వానాకాలం పంట సీజన్‌లో రైతులు ఇటు వర్షాభావం, అటు ప్రాజెక్టుల్లో రిజర్వాయర్లలో నీటిని సకాలంలో నింపకపోవడం ద్వారా పంటల సాగు ముందుకు పోక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని హరీశ్‌రావు లేఖలో పేర్కొన్నారు. అన్నారు. ఇటీవల ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల వలన వచ్చే ప్రతి నీటి చుక్కని ఒడిసి పట్టడం కోసం సకాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు పంప్‌లను ఆన్ చేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్భాగమైన శ్రీ పాద ఎల్లంపల్లి రిజర్వాయర్ పూర్తి నీటి సామర్థ్యం 20 టీఎంసీలు కాగా ప్రస్తుత సుమారు 14 టీఎంసీలల నీటి లభ్యత ఉన్నదని హరీశ్‌రావు అన్నారు. కడెం నుంచి దాదాపు 22,300 క్యూసెక్కుల వరద ఉందన్నారు. అదేవిదంగా శ్రీరాం సాగర్ ప్రాజెక్టు లో (SRSP ) పూర్తి నీటి సామర్థ్యం 80 టీఎంసీలు, ప్రస్తుతం సుమారు 45 టీఎంసీల నీటి లభ్యత ఉన్నదని తెలిపారు. అదేరకంగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల గోదావరిలో ఇన్‌ఫ్లో పెరిగిందని.. ఇట్టి విషయం దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని ప్యాకెజ్ -6 వద్ద గల నంది పంప్ హౌస్‌లోని మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ ప్రారంభించి తద్వారా కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మిడ్ మానేరు, అన్నపూర్ణ (అంతగిరి), రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, బస్వాపూర్ తదితర రిజర్వాయర్ లను నింపాలని డిమాండ్ చేశారు. ఆయా రిజర్వాయర్ల పరిధిలోని చెరువులను, చెక్ డ్యామ్ లను అన్నింటిని నింపి సుమారు 5లక్షల ఎకరాల కు నీరందించేలా ఏ మాత్రం ఆలస్యం చేయకుండా నీటి పంపింగ్ చేపట్టాలని కోరారు.

లోయర్ మానేరు డ్యామ్ పూర్తి నీటి సామర్థ్యం 24 టీఎంసీలు కాగా.. ప్రస్తుత నీటి లభ్యత ఏడు టీఎంసీలు ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. మిడ్ మానేరు నుంచి లోయర్ మానేరు కు నీటిని నింపి ఎస్సారెస్పీ స్టేజి-2 లోని అవసరమైన ఆయకట్టు కు ఖరీఫ్, రబీ పంటకు నీరు అందించి రైతులను అదుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత యాసంగి పంట లో కాళేశ్వరం ప్రాజెక్టు లోని రిజర్వాయర్ల పై ఆయకట్టు పరిధిలో 5 లక్షల ఎకరాలు సాగు అయిన విషయం గుర్తించి ఈ వానాకాలం పంటకి అదేవిధంగా వచ్చే యాసంగి పంటకు కూడా సాగు నీరు అందించేలా కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్భాగంలోని అన్ని రిజర్వాయర్ నింపి తద్వారా వాటి అనుసంధానం గా నిర్మించిన కాలువ లు, చెరువు లు చెక్ డ్యామ్ ల అన్నింటిని నింపి రైతుల్లో నెలకొన్న ఆందోళనను తొలగించి రైతు సాగు ప్రయోజనాల దృష్ట్యా రాజకీయలకు అతీతంగా వెంటనే నీటి పంపింగ్ ప్రారంభించేల చర్యలు చేపట్టాలని కోరారు.

# ఎన్నికల్లో ఓడినా జగన్ ఆలోచనా విధానం మారలేదు: తెలంగాణ ఎంపీ చామల



**న్యూస్ డెస్క్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ , తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పై వైకాపా అధ్యక్షుడు జగన్ చేసిన వ్యాఖ్యలు సరికాదని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ చేసిన వ్యాఖ్యలపై చామల స్పందించారు. "ఏపీ ఎన్నికలపై రాహుల్ మాట్లాడలేదనడం సరికాదు. చంద్రబాబు, రేవంత్ వల్లే రాహుల్ మాట్లాడలేదని జగన్ అన్నారు. ఎన్నికల్లో ఓడిపోయినా ఆయన ఆలోచనా విధానం మారలేదు. ఏపీలో తప్పులు జరిగితే ఈసీ, మోదీని విమర్శించండి. వారిని తప్పుపట్టకుండా రాహుల్‌ను విమర్శించడమేంటి? విజయవాడ ధర్నాలో రాహుల్‌తో కలిసి జగన్ పాల్గొనాలి" అని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.


# బీజేపీలో చేరాలనుకునేవారు .. జర జాగ్రత్త!



**న్యూస్ డెస్క్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** 'బీజేపీలో చేరాలనుకునే నాయకులారా.. ఒకసారి ఆలోచించుకోండి, జర జాగ్రత్త'అంటూ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వీడియో విడుదల చేశారు. 'బీజేపీలో చేరిన తరువాత మీ కార్యకర్తలకు ఏ పదవీ ఇప్పించుకోలేరు. మీకు టికెట్ గ్యారంటీ ఉండదు'అని హెచ్చరించారు. చేరినప్పుడు మొదటి వరుసలో సీటు, తరువాత చివరి సీటులో కూర్చుంటారని పేర్కొన్నారు. 11 ఏళ్లు అణచివేతను ఎదుర్కొన్నానని అన్నారు.

మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నుకున్న కార్యకర్తల కోసం ఏమీ చేయలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. 'విజయశాంతి, జితేందర్‌రెడ్డి, నాగం జనార్దన్‌రెడ్డి లాంటి నేతలు బీజేపీలో చేరారు. ఏమైంది? పార్టీని విడిచి వెళ్లిపోయారు'అని పేర్కొన్నారు. హిందుత్వానికి, దేశానికి మంచిపనులు చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అంటూనే 'తెలంగాణ మా పార్టీ. మేం ఏం చెబితే అదే జరుగుతుంది'అని అనుకునే వారి వల్లే పార్టీ సర్వనాశనం అవుతోందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణను పాలిస్తుందన్నారు.

# కంచ గచ్చిబౌలి అంశం.. సమగ్ర ప్రణాళికతో వస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తాం: సుప్రీంకోర్టు



**న్యూస్ డెస్క్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. వాదనల సందర్భంగా.. భూముల అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు సుప్రీంకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ ప్రతిపాదనను స్వాగతిస్తున్నట్లు సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ తెలిపారు. తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని ఆయన పేర్కొన్నారు. అదే సందర్భంలో.. పర్యావరణ పరిరక్షణను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు వస్తే.. గతంలో చేసిన వ్యాఖ్యలను ఉప సంహరించుకుంటామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ తెలిపారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తామన్నారు. సమగ్ర ప్రణాళిక తయారు చేసి కోర్టుకు అందించేందుకు తమకు ఆరు వారాలు సమయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఇందుకు సీజేఐ ధర్మాసనం అంగీకరించింది

# పది సంవత్సరాలు పోరాటం చేశాం

# ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నాం

**నేలకొండపల్లి లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో**

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**



**నెలకొండపల్లి, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణతో పాటు పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 9 మంది శాసనసభ కు ఎన్నికయ్యారన్నారు,ఖమ్మం జిల్లాకు రాష్ట్ర మంత్రి వర్గంలో పెద్ద పీట వేశారని పేర్కొన్నారు. మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో వందకు వంద శాతం అన్ని గ్రామాలు గెలవాలన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్ర లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని ప్రయత్నం చేసామని,కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుం దన్నారు, పార్టీ నిర్ణయం ప్రకారం రిజర్వేషన్లు ఉంటాయని,పాలేరు లో కాంగ్రెస్ పార్టీకి బలమైన నాయకత్వం ఉందన్నారు. ఇంకా 500 మందికి అనేక పదవులు త్వరలో రాబోతున్నాయి, పది సంవత్సరాల పాలనలో బి అర్ ఎస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి పాలించింది..18 నెలల కాంగ్రెస్ పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూభారతి చట్టం తీసుకొచ్చి రైతుల సమస్యలు తీర్చాడని అన్నారు,చిన్న చిన్న విభేదాలు ఉన్న పార్టీ లో పదవులు లేకపోయినా అందరూ కలిసి పని చేయాలి..అధికారం ముఖ్యం కాదు ప్రజల కోసం మనం పని చేయాలి. పార్టీ ఎవర్ని నిలబెట్టిన గెలిపించుకోవాలి. పని చేసుకుంటూ పోతే పదవులు అవే వస్తాయన్నారు.



## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలి - తుమ్మల యుగందర్



**ఖమ్మం టౌన్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఎవరు బయటకు రావోద్దని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, యుగ%శీ%దర్ గారు ప్రజలను కోరారు. రాబోయే మూడు రోజుల్లో భారీ వర్షాలు, వరదలు వచ్చే అవకాశం ఉంది. వర్షాల దృష్ట్యా రాష్ట్ర ప్రజల%శీ%దరు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని అయన కోరారు. గ్రామాల్లో చెరువులు అలుగుల ప్రవాహం ఉధృతిగా ఉన్నది, రహదారులపై వరద ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎవరు రోడ్లు దాటోద్దని, నీటిలోకి దిగవద్దని, చేపల వేటకు వెళ్ళవద్దని ఆయన కోరారు. అత్యవసర సమయాల్లో డయల్ 100 కు, ఫోన్ చేసి పోలీసు సేవలు పొందాలన్నారు. ముఖ్యంగా ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని, ఇంట్లో తడిసిన గోడలను తాకోద్దని కోరారు. శిధిలావస్థలో ఉన్న నివాసాల్లో ఉండకూడదన్నారు.

## మల్లు నందిని సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక



**మధిర, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** మల్లు భట్టి విక్రమార్క క్యాంప్ ఆఫీసులో అమ్మా ఫౌండేషన్ చైర్మన్ డిప్యూటీ సీఎం మల్లు భట్టే విక్రమార్క సతీమణి మల్లు నందిని ఆధ్వర్యంలో మధిర మండలం మహాదేవపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు నల్లపు ప్రసాద్ ఆధ్వర్యంలో మహదేవపురం గ్రామం నుంచి 15 కుటుంబాల వారు ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరినారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో బాటలు వేస్తున్న సమయంలో మేమంతా పార్టీలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దు**

**అత్యవసర సమయాల్లో డయల్ 100**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం టౌన్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ప్రధానంగా వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రోడ్లు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దనిసూచించారు. పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని పెర్కొన్నారు. యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్ధానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 సమాచారం అందిచాలని సూచించారు. ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ దష్ట్యా అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు.

## మాలల ఉద్యోగులను వేధిస్తే ఖబడ్దార్

**మాలమహానాడు జిల్లా ఇంచార్జ్ దామాల్ల**



**ఖమ్మం టౌన్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో పనిచేసే జిల్లాస్థాయి అధికారులు కొంత మంది ని అడ్డుగా పెట్టుకొని మాల ఉద్యోగులను వేధిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఇష్ట ను రీతిలో మాల ఉద్యోగులు వేధిస్తే రాబోవు రోజుల తీవ్రపరిమాలు ఉంటాయని మాల మహానాడు జిల్లా కమిటీ ఒక ప్రకటంలో తెలిపింది. వేధిస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య అధికారీనికి మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మాల మహానాడు ఇంచార్జ్ దామళ్ళ సత్యనారాయణ , పి సూర్యనారాయణ, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రజలకు అండగా ఉంటాం

**కేటీఆర్ పిలుపుకు స్పందించిన - మాజీ ఎంపీ నామ**

**బీఆర్ఎస్ శ్రేణులు సహాయక చర్యల్లో ముందుండాలని**

**మాజీ ఎంపీ నామ పిలుపు**



**ఖమ్మం టౌన్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుకు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్పందించాలని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ శ్రేణులు వెంటనే వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు త్రాగునీరు, పాలు, ఆహారం, దుస్తులు వంటి అవసరాలు తక్షణమే అందించాలన్నారు. ప్రభుత్వ అధికారులు, వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని కోరారు. అవసరమైనచోట ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అత్యవసర వైద్య సహాయం, మందులు అందించాలన్నారు. బిఆర్ఎస్ నాయకులు సహాయక చర్యల్లో స్థానిక ప్రభుత్వ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కష్టకాలంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని పార్టీ కార్యకర్తలు, నాయకులు తమ వంతు సహాయాన్ని అందిస్తూ, ప్రతి ఒక్కరికీ ధైర్యం కలిగించాలి అని నామ కోరారు.

## కాబోయే వధూవరులకు ఎంపి వద్దిరాజు ఆశీస్సులు



**ఖమ్మం బ్యూరో, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కాబోయే వధూవరులు పూజిత-చైతన్యలకు తన ఆశీస్సులు అందజేశారు. హైదరాబాద్ నార్సింగిలోని అడ్రెస్ కన్వెన్షన్ హాలులో బుధవారం జరిగిన వీరి నిశ్చితార్థానికి ఎంపీ రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్, సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్, హరిప్రసాద్, మాదాల రవి తదితర ప్రముఖులతో కలిసి హాజరై అక్షింతలు వేసి, పుష్పగుచ్ఛమిచ్చి కాబోయే వధూవరులు పూజిత-చైతన్యలను ఆశీర్వదించారు.



## విజయ ఇంజనీరింగ్ కాలేజ్ లో “మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం”



**ఖమ్మం టౌన్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలలో భాగంగా 5వ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకుని బుధవారం విజయ ఇంజనీరింగ్ కాలేజ్, తనికెళ్ళ, ఖమ్మం లో డ్రగ్స్ పైన అవగాహన మరియు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రణహీత్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ గురించి, వాటి వల్ల జరిగే దుష్పరి ణామాల గురించి, డ్రగ్స్ నుంచి ఎలా విముక్తి చెందాలి మరియు డి అడిక్షన్ సెంటర్ గురించి రిహబిలెషన్ సెంటర్స్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే రాంగోపాల్ రెడ్డి, విజయ ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్ పర్సన్ పారుపల్లి విజయలక్ష్మి, ప్రిన్సిపల్ డాక్టర్ చిన్నయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అయేషా తరుణం, డీన్ డాక్టర్ శ్రీనివాస్, ఏవో డాక్టర్ ఫరీద్ బాబా, జిల్లా మహిళా సాధికార కేంద్రం కోఆర్డినేటర్ ఎస్ డి సమ్రీన్, ఎన్ ఎం బి ఏ కోఆర్డినేటర్ మానస, కాలేజీ వివిధ విభాగాల అధిపతులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజు తోడల్లుడు బాబూరావుకు ఘన నివాళులు



**హైదరాబాద్ బ్యూరో, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్ తదితర కుటుంబ సభ్యులతో కలిసి తోడల్లుడు(సడ్డకుడు)బూర ముత్తిలింగం (బాబూరావు)కు ఘనంగా నివాళు లర్పించారు. బాబూరావు ఈనెల 2వతేదీన (శనివారం తెల్లవారుజామున) స్వర్గస్తులు కాగా, ఆయన దశదిన కర్మకాండ బుధవారం హైదరాబాద్ మన్సూరాబాద్ భవానీనగర్ కమ్యూనిటీ హాలు లో జరిగింది. ఈ కార్యానికి ఎంపీరవిచంద్ర-విజయలక్ష్మీ, పెద్దన్న-వదినె వద్దిరాజు కిషన్ -శశిరేఖ, తమ్ముడు వద్దిరాజు మోహన్, చెల్లెలు శీలం లక్ష్మీ, మరదలు ఉమా మహేశ్వరి, కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని తదితర కుటుంబ సభ్యులు హాజరై స్వర్గీయ బాబూరావు చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. బాబూరావు సతీమణి రాజ్యలక్ష్మీ, కుమారుడు సతీష్ -జోస్న, కూతుళ్లు-అల్లుళ్లు తన్విత-నర్సింహారావు,శ్రావణి-సంపత్, లను పరామర్శించి, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. అలాగే, మరికల్ పోత సుధీర్ కుమార్, చందు జనార్ధన్, ఊసా రఘు, బోరిగం విజయ్, జెన్నాయికోడే జగన్మోహన్ తదితరులు దివంగత బాబూరావు చిత్రపటానికి పూలుజల్లి నివాళు లర్పించారు.

## నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



**హైదరాబాద్ బ్యూరో, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు శంతను-తేజస్వి త్రిపురాంబికలకు ఆశీస్సులు అందజేశారు. ప్రముఖ న్యాయవాది, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమ భరత్ కుమార్ -పద్మ దంపతుల కుమారుడు శంతను పెళ్లి పసుమర్తి అంబికా లక్ష్మీనర్సింహా ప్రసాద్-శోభారాణి దంపతుల కుమార్తె తేజస్వి త్రిపురాంబిక తో బుధవారం ఘనంగా జరిగింది. శామీర్ పేట ఏస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, వీ.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ ఏల్.రమణ,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి హాజరై అక్షింతలు వేసి, పుష్పగుచ్ఛమిచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్, చందు జనార్ధన్, జెన్నాయికోడే జగన్మోహన్ తదితరులు ఉన్నారు.

## జిల్లా లో ముగ్గురు మంత్రులు ఉన్న రైతులకు యూరియా సరఫరా అవసరమైన మేరకు లేదు

**గంటలకొద్దీ ఎదురు చూపులు, కిలోమీటర్ల క్యూలైన్లలో నిలబడి రైతులు తీవ్ర ఇబ్బందులు**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**వైరాటౌన్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** యూరియా కోసం రైతులు గంటల సమయం పడిగాపులు కాస్తున్నారు అని, కిలోమీటర్ల క్యూలైన్లలో నిలబడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఖమ్మం జిల్లా లో ముగ్గురు మంత్రులు ఉన్న రైతులకు అవసరమైన మేరకు యూరియా సరఫరా లేదు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. బుధవారం వైరా లో రైతులు యూరియా కోసం తెల్లవారుజామున నుంచి గంటలు సమయం ఎదురుచూశారు, ఉదయం 10 గంటలు కూడా యూరియా లారి లోడ్ రాకపోవడం తో రైతులు నిరసన వ్యక్తం చేశారు, సోసైటి సిబ్బంది అక్కడికి చెరుకుని రెండు వందల యూరియా కట్టలు మాత్రమే వస్తున్నాయి అని చెప్పడం తో రైతులు నాలుగు వందల మంది ఉదయం నుంచి నాలుగు గంటలు ఉంటే రెండు వందల యూరియా కట్టలు ఎవరికి సరఫరా చేస్తారని రోడ్డు మీద ఆందోళన కు ముందుకు సాగారు మండల వ్యవసాయ అధికారి మాయాన్ మంజు ఖాన్, సోసైటి ఛైర్మన్ బొర్రా రాజశేఖర్ గురువారం ఉదయం రైతులకు మరో లారీ లోడ్ యూరియా అందిస్తామని హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో వరి, సాగర్ ఆయకట్టు పరిధిలో గ్రామాల్లో పత్తి ప్రధాన పంటలు గా ఉండటం రెండు పంటలకు ప్రస్తుతం యూరియా వినియోగం అవసరం ఎక్కువగా ఉంటుంది అని వరి, పత్తి సాగు దృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా పెంచాలని ఖమ్మం జిల్లా రైతులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన యూరియా సకాలంలో సరఫరా చేయాలి అని డిమాండ్ చేశారు, రైతులు హరి వెంకటేశ్వరరావు, కామినేని రవి, రాచ్చబంట్టి నాగరాజు, మాడపాటి మల్లిఖార్జున్, వడ్లమూడి మధు, దురిశెట్టి కృష్ణ, అప్పారావు , కొండలరావు, బెజవాడ నాగేశ్వరరావు,కొల్లి శ్రీనివాసరావు రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు

## జాతీయ రహదారిపై పల్టీ కొట్టిన కారు-ఇద్దరు మృతి



**ముదిగొండ, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** ఖమ్మం-కోదాడ జాతీయ రహదారి పై గోకినేపల్లి గ్రామ సమీపంలోని ఫ్లై ఓవర్ వద్ద కారు పల్టీ కొట్టి ఇద్దరు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం మృతులు ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం పిండిప్రోలు గ్రామానికి చెందిన కొండబాల వెంకయ్య (64) సాయి రంజిత్ (33) అను ఇద్దరు కార్ లో నల్గొండ జిల్లాలోని దోమ చర్ల లో వారి బంధువులకు మృతుడు సాయి రంజిత్ చెల్లి పెళ్ళికి కార్డు ఇవ్వడానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో ముదిగొండ మండల పరిధిలోని గోకినేపల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై కారు పల్టీ కొట్టి కార్ లో ఉన్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు పోలీసులు తెలియజేశారు. పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు సీఐ మురళి తెలిపారు.

## రిజర్వేషన్లకు మతం రంగెందుకు...?

**బిసి రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**



**ఖమ్మం టౌన్, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** రిజర్వేషన్ల సమస్యకు బిజెపి మతం రంగు ఎందుకు పులుముతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రశ్నించారు. రిజర్వేషన్లను అడ్డుకునేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. జనాభా ప్రాతిపదికన బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో దానిని అడ్డుకునేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని దానికి -మతం రంగు పూస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తుందన్నారు. ముస్లిం రిజర్వేషన్ ఇప్పుడే కల్పించారా అని సురేష్ ప్రశ్నించారు. మతం మాటున లబ్ధి పొందుతున్న బిజెపి మత రాజకీయాలను, మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తుందని -ఆరోపించారు. కమ్యూనిస్టులను విమర్శించే అర్హత బిజెపి పార్టీకి లేదని కమ్యూనిస్టులవి త్యాగాలైతే బిజెపివి -భోగాలని సురేష్ తెలిపారు. తెలంగాణ ప్రజల ముందు బిజెపి ద్రోహిగా నిలబడక తప్పదని సురేష్ హెచ్చరించారు. బిసి రిజర్వేషన్ల కోసం జరుగుతున్న ప్రయత్నంలో బిజెపి కలిసి రావాలని కేంద్రంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డుకునే ప్రయత్నం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు -అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. అధికార యంత్రాంగం సైతం ప్రజలను అప్రమత్తం చేయాలని లోతట్టు ప్రాంతాల ప్రజలకు అన్ని రకాలుగా అందుబాటులో ఉండాలని ఆయన కోరారు.

## అని శెట్టి రజిత మృతికి సంతాపం

**ఖమ్మం, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** ప్రముఖ స్త్రీ వాద రచయిత్రి, కవయిత్రి అనిశెట్టి రజిత మృతికి వురిమళ్ల ఫౌండేషన్, అక్షరాల త్రోవ సాహిత్య సంస్థ సంతాపం తెలిపాయి. ఈ మేరకు వురి మళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉరిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్ రావు, అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం లో తమ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక రెండు పుస్తకాల సభలో రజిత పాల్గొని ఉత్తేజ పూర్వమైన ప్రసంగం ద్వారా సభికులను ఆలోచింప జేశారని తెలిపారు. వారి మృతి సాహిత్య లోకానికి ముఖ్యంగా స్త్రీ వాద రచనలకు తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## పిల్లలు సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి బి నాగలక్ష్మి**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, 13 ఆగష్టు కెరటం న్యూస్):** పిల్లలు చిన్నతనం నుండే సాంకేతిక నైపుణ్యాలు అంది కూర్చొని భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి నాగలక్ష్మి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యలో నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ లిటరసీ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే అంశంపై కాంప్లెక్స్ స్థాయి రిసోర్స్ పర్సన్ లకు కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో జరుగుతున్న ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతము సాంకేతికత అందరికీ అందుబాటులోకి వచ్చిందని, కానీ దీనిని ఉపయోగించి పిల్లల అభ్యసన స్థాయిని మెరుగుపరచుకోవచ్చని సూచించారు. దీనికి అనుగుణంగా ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు గణితము సబ్జెక్టులో ప్రవేశపెట్టిన డిజిటల్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే అంశాలను ఎలా బోధించాలో ఈ శిక్షణ ద్వారా నేర్చుకొని వాటిని పాఠశాల స్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తే పిల్లలు నూతన సాంకేతికతవైపు దృష్టి మరచి భవిష్యత్తులో మంచి అవకాశాలు అందిపుచ్చుకోగలరని తెలిపారు. శిక్షణను నేర్చుకున్న అంశాల మీదనే ఆధారపడకుండా ఉపాధ్యాయులు వారి సొంత మేధస్సును ఉపయోగించి వినూత్నమైన బోధనా పద్ధతులను అవలంబిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు అని కూడా అన్నారు. ప్రాథమిక స్థాయి విద్య బలంగా ఉన్నప్పుడే పిల్లలు ఉన్నత స్థాయిలో రాణించగలుగుతారని దీనికై ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వారి శక్తి మేరకు సమర్థవంతంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఏ. నాగరాజు శేఖర్, రిసోర్స్ పర్సన్ లు శ్రీనివాసరావు, శంకర్, స్వర్ణకుమారి, రవిబాబు, నరేష్ కుమార్ లు పాల్గొన్నారు.

## బర్ల వెంకటేశ్వర్లుకి శ్రద్ధాంజలి ఘటించిన భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పుల మల్లికార్జున్



**పినపాక, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమేర్ధ గ్రామ పంచాయతీలో బుధవారం నాడు భవన నిర్మాణ కార్మికుడు బర్ల వెంకటేశ్వర్లు అనారోగ్య కారణంగా మరణించారని విషయన్ని తెలుసుకున్న భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పుల మల్లికార్జున్ వారి స్వగృహనికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించారు. అలాగే అశ్వాపురం మండలం భవన నిర్మాణ కార్మికుల మండల అధ్యక్షులు మేలపుర సురేందర్ రెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయపూడి రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిబోయిన వెంకన్న, భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల సహాయ కార్యదర్శిలు, తోట వెంకట నరసయ్య, కంచర్ల రవి, తదితరులు నివాళులు అర్పించారు.

## బానోత్ వెన్నెల సైకిల్ యాత్ర అభినందనీయం

**రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్**



**ములుగు జిల్లా ప్రతినిధి, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** మహిళా సాధికారితే ధ్యేయం గా కామారెడ్డి కి చెందిన బానోత్ వెన్నెల చేపట్టిన సైకిల్ యాత్ర అభినందనీయమని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. బానోత్ వెన్నెల కామారెడ్డి నుండి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రం లో మహిళా సాధికారిత కోసం చెపట్టిన సైకిల్ యాత్ర బుధవారం ములుగు జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ వెన్నెల సైకిల్ యాత్ర కి స్వాగతం పలికి సన్మానం చేశారు.అనంతరం బాదం ప్రవీణ్ మాట్లాడుతూ..మహిళా సాధికారత కోసం డిగ్రీ చదువుతున్న వెన్నెల సైకిల్ యాత్ర చేపట్టడం గర్వించదగ్గ విషయమని అన్నారు.ముఖ్యం గా మహిళలకు వెన్నెల స్ఫూర్తి దాయకమని ఆయన కొనియాడారు. వెన్నెల ఖర్చుల నిమిత్తం బాదం ప్రవీణ్ రూ. 1000 అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మైపాల్ రెడ్డి ఆకుతోట అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ జి ఓ) ఉమ్మడి వరంగల్ జిల్లాల కమిటీ సభ్యుల సమీక్ష సమావేశం



**నర్సంపేట, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ జి ఓ) నర్సంపేట పట్టణంలోని కార్యాలయ ఆవరణలో జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా ఛైర్మన్ డ్యాగల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 16న నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ జి ఓ) హన్మకొండ జిల్లా ఛైర్మన్ పద్మ మహిపాల్ అధ్యక్షతన హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీ (కేయూ) క్రాస్ రోడ్డు వద్ద ఎల్ఐసి భవనం వెనక ఉన్న ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా నేషనల్ ఛైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు, విశిష్ట అతిథులుగా నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు బాబు యాదవ్, తెలంగాణ స్టేట్ ఛైర్మన్ నక్క గంగారాం, తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ చందా మల్లయ్య, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ సందీప్ రావు, స్టేట్ జనరల్ సెక్రటరీ నాగరాజ్ చౌహాన్, ముఖ్య సలహాదారులు దుర్గణాల రాజేశ్వరరావు, స్టేట్ కన్వీనర్ విశ్వనాధుల రమేష్, స్టేట్ మహిళా వైస్ ప్రెసిడెంట్ సౌమ్యశ్రీ, నార్త్ జోన్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రావు లు హాజరవుతున్నారు. కావున ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి, ములుగు మహబూబాబాద్, జనగామ జిల్లాల ఛైర్మన్ లతో పాటు కమిటీ సభ్యులు సకాలంలో హాజరు కావాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భేతి భాస్కర్, జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ మద్దెల శ్యామ్ కుమార్, గుండు బాబ్జీ, కర్రి శివాజీ తదితరులు పాల్గొన్నారు

## మాదకద్రవ్యాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలి

**షీ టీమ్, ఎహెచ్టియు అవగాహన**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, 13 ఆగష్టు (కెరటం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు షీ టీమ్ మరియు ఎ హెచ్ టి యు బృందాలు “నశా ముక్త్ భారత్ అభియాన్”లో భాగంగా ప్రతిభ వోకేషనల్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి షీ టీమ్,ఎ హెచ్ టి యు సీఐ రాము హాజరై, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాలను వినియోగించినా, కొనుగోలు చేసినా, అమ్మినా, రవాణా చేసినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మాదకద్రవ్య రహిత దేశం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఈ లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వారితో “మాదకద్రవ్యాలను దూరం పెట్టాలి” అనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, షీ టీమ్ ఎస్ఐ రమాదేవి, ఏఎస్ఐ నాగయ్య, పీసీ మల్లికాంబ, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.